

మార్కాపురం వైసిపి అభ్యర్థిగా జంకె వెంకటరెడ్డి

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 09 మంగళవారం సంపుటి : 28 సంచిక : 06

# శాస్త్రోక్తంగా ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ

## - పూజల్లో పాల్గొన్న పేరం సత్యనారాయణ దంపతులు

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం వాస్తవ్యులు పేరం సత్యనారాయణ ధర్మపత్ని సౌభాగ్యలక్ష్మి వీరి కుమారుడు పేరంపవన్ కుమార్ ధర్మపత్ని రాధిక వీరి కుమార్తె ప్రజ్ఞల ఆర్ధిక సహకారం తో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు వేదమంత్రోశ్చరణల నడుమ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పేరం సత్యనారాయణ కుటుంబీకులు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి పేరం సత్యనారాయణ,ఆయన కుమారుడు పవన్ లు భూరి విరాళం అందచేసిన విషయం తెలిసిందే. పూజా కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు,ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రముఖులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# అగ్ని జిల్లా క్యాలెండర్

## ఆవిష్కరించిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా



6లో

# జగన్ పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలు ధ్వంసం

## - పోల్ క్లస్టర్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: జగన్ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి అభిప్రాయం వ్యక్తంచేశారు.సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులను తెలుగుదేశంప్రభుత్వ హయాంలో అన్ని రకాలుగా ఆదుకున్నామని,ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం రైతులను నిలువునాధగా చేసిందని ఆరోపించారు.ఎన్నికల ముందు పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు దాని

2లో

# మార్కాపురం వైసిపి అభ్యర్ధిగా జంకె వెంకటరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం: వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి నిమార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి గా అధిష్టానం నిర్ణయించింది. సోమవారం తాడేపల్లి లో సిఎం జగన్ మోహన్ రెడ్డి తో చర్చల అనంతరం ఎట్టకేలకు జంకె వెంకటరెడ్డి పేరు ఖరారు అయ్యింది. జంకె వెంకటరెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి లతో వైకాపా అధిష్టానం విడివిడిగా చర్చలు జరిపి, తర్వాత ఇరువురిని కలిపి చర్చించి నిర్ణయం తీసుకున్నారని సమాచారం.మార్కాపురం ఇన్చార్జి గా జంకె వెంకటరెడ్డి పేరు ఖరారు చేశామని, సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి మార్కాపురంసీటు గెలిపించుకు రావాలని జగన్ మోహన్ రెడ్డి సూచించారు అని పార్టీ నాయకులు తెలిపారు.

# జగన్ పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలు ధ్వంసం

ఊసే మర్చిపోయారని రైతులకు సబ్సిడీపై అందించే బిందు,తుంపర సేద్యం పరికరాల సబ్సిడీ ఎత్తివేసారని దుయ్యబట్టారు.రైతులకు తెలుగుదేశం ప్రభుత్వంలో సబ్సిడీపై ట్రాక్టర్లు సరఫరాచేసామని, ఇప్పటి ప్రభుత్వం దాన్ని మరిచిందని తెలిపారు.జిల్లాకు జీవనాడి అయిన వెలుగొండ ప్రాజెక్టు అటక ఎక్కించారని, ప్రజల చిరకాల కోరిక అయిన మార్కాపురం జిల్లా ప్రకటించకుండా ప్రజల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. ఇక ప్రజల్లో మీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉన్నదని గెలిచిన 151 మంది ఎమ్మెల్యేల్లో మీ పార్టీ చాలామందిని ట్రాన్స్ఫర్ చేస్తున్నారని, కానీ ప్రజలు వచ్చే ఎన్నికల్లో మిమ్మల్ని ట్రాన్స్ఫర్ చేస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి కి 13 ఎమ్మెల్యే సీట్లు కూడా వచ్చే అవకాశం లేదని చివరికి పులివెందుల్లో కూడా వైసిపికి ఓటమి తప్పదని ఎద్దేవ చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన కూటమి ఘన విజయం సాధించటం ఖాయమని తెలియజేశారు. విలేకరుల సమావేశంలో నాయకులు కనిగిరి బాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసనీయతతో మాట నిలబెట్టుకున్న సి యం జగన్




అగ్ని న్యూస్,కొనకనమిట్ల: విశ్వసనీయతతో ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక సి యం జగన్ మోహన్ రెడ్డి అని జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు,వైస్ యంపిపి మెట్టు వెంకటరెడ్డిలు తెలిపారు.సోమవారం మండలంలో నూతన సామాజిక పింఛన్ల కార్యక్రమాన్ని పండుగ లాగా అవ్వ తాతలతో కలిసి సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏడు కొండలు మాట్లాడుతూ ఈ ఏడాది కొత్తగా నూతన పింఛన్లకు ఎన్నిక అయిన అవ్వ తాతల కు మూడు వేల రూపాయలతో పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా వైస్ యంపిపి మెట్టు వెంకటరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పింఛన్లను 3000 వరకు పెంచుతామని హామీ ఇచ్చారని నేడు ఆ హామీని నెరవేర్చారని సామాజిక పింఛన్లు తీసుకునే వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు మూడువేల రూపాయలు ఒక గౌరవప్రదంగా పింఛన్ గా నలుగురికి చెప్పుకునేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించారని అన్నారు. ఇతర పార్టీలకు రాబోయే ఎన్నికలలో ఓటు వేస్తే రాష్ట్రంలోఉన్న సంక్షేమ పథకాలన్నీ ఆగిపోయి ప్రజలు పాత కాలం నాటి కష్టాలలోకి వెళ్తారని కాబట్టి ప్రజలు ఓటు వేసే ముందు ఒకసారి ఆలోచించి రాబోయే ఎన్నికలలో మళ్ళీ ప్రజాపాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికే ఓటు వేయాలనికోరారు.ఈ కార్యక్రమంలో యంపిడిఓ అద్దంకి శ్రీనివాస్ మూర్తి, యసి సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, సర్పంచ్ లు, యంపిటిసిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ ను కలిసిన

## డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



అగ్ని న్యూస్,హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం రాత్రి ఎస్ఆర్సీ లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలని, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ ను కోరినట్లు డాక్టర్ ఏలూరి తెలిపారు.కాగా ఇటీవలే రామచంద్రారెడ్డి వైకాపాను వీడే ఆలోచన లో ఉన్నట్లు అనుచరులతో అనడం తెలిసిందే. రేవంత్ రెడ్డి ని కలవడం ద్వారా,తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశం ఉందని అనుచరులు భావిస్తున్నారు.

# విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక పూల సుబ్బయ్య కాలనీలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు 8వ తరగతి చదువుతున్న 11 మంది విద్యార్థులకు 12వ బ్లాక్ కౌన్సిలర్ షేక్ షెక్షా ఫాతిమాలు సోమవారం ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎస్ ఏ ఎల్ రవికుమార్, ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్ రావు, పి ఏం సి చైర్మన్ షేక్ కరీముల్లా, ఎస్సీ బీసీ కాలనీ హై స్కూల్ హెచ్ఎం హేమలత, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## దీక్షా శిబిరంలో స్పృహ కోల్పోయిన

# అంగన్వాడీ కార్యకర్త






అగ్ని న్యూస్,కంభం: పట్టణంలోని స్థానిక కందులాపురం సెంటర్ లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సీఐటీయు, ఎఐటియుసి తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గత 28 రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు. సోమవారం దీక్ష నిర్వహిస్తుండగా చిన్నాదేవి (40) అనే హజరత్ గూడెంకు చెందిన అంగన్వాడీ కార్యకర్త స్పృహ కోల్పోయారు. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు 108 కు ఫోన్ చేయడంతో చిన్నాదేవిని 108 వాహనంలో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తమ జీతాలు పెంచాలంటూ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని శాంతియుతంగా దీక్ష చేపడుతుంటే ఈ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మా ఆవేదన అర్థం చేసుకోకపోగా, మాపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా జీఓ నెంబర్ 2 పత్రాలను తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, కో –కన్వీనర్ షేక్.ఖాజావలి,108 భాస్కర్, (సీఐటీయు కంభం మండల కమిటీ సభ్యులు) సిపిఎం మండల కార్యదర్శి టి.దానం, ఎఐటియుసి ప్రకాశం జిల్లా కార్యదర్శి ఇబ్రహీం, ఎస్ఎఫ్ఐ వెంకట్, అంగన్వాడీ కార్మికులు వి.నాగమణి, ఎన్.వి.రవణమ్మ ఎన్.వి.లక్ష్మిదేవి, పి.లలిత కుమారి, కె.మహాలక్ష్మి,ఎస్.నాగమణి మరియు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# కార్మికుల డిమాండ్లను అంగీకరించిన ప్రభుత్వం

### - విధులలో చేరాలని కోరిన కమీషనర్



అగ్ని న్యూస్,మార్కాపురం:మున్సిపల్  పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె లో భాగముగా మార్కాపురం మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సోమవారం కార్మికుల శిబిరం వద్దకు వచ్చి మున్సిపల్ కార్మికులకు 21,000 రూపాయలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని, మీరిచ్చిన డిమాండ్లన్నీ ప్రభుత్వం ఒప్పుకున్నదని తెలిపారు. మీరు సమ్మె విరమించి పనులలో చేరవలసిందిగా కోరారు. ఇప్పటికే అన్ని మున్సిపాలిటీలో కార్మికులు స్వచ్ఛందంగా పనిచేస్తున్నారన్నారు.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ ఖాసీం మాట్లాడుతూ రాష్ట్ర ఏఐటీయూసీ సంఘం  చర్చలు సఫలము ఆయన వెంటనే విధులకు హాజరు అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో హరిబాబు,  యేసు రాజు, వెంకటయ్య, కోటమ్మ, వెంకటేశ్వర్లు మొదలగువారు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైసిపి అహర్నిశలు కృషి

## - సుంకేసుల గ్రామంలో ఘనంగా జన భాగీధారీ

అగ్ని న్యూస్,పెద్దారవీడు: బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి వైసిపి అహర్నిశలు కృషి చేస్తోందని సర్పంచి గుడ్డెపోగు రమేష్ తెలిపారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో జన భాగీధారీ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ఆర్. పెద్దిరాజు ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటంతో  పురవీధులలో సర్పంచి గుడ్డెపోగు రమేష్ తో పాటు వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు  ఘనంగా ర్యాలీ  నిర్వహించి సంతకాలు సేకరించారు.ముందుగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రదాత,దేశ పాలన మార్గదర్శకాలవిధాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం  ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఏర్పాటు  చేయటం ఆనందాకమని,ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ వైసీపీప్రభుత్వం అన్నీ వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి  కృషి చేస్తుందన్నారు. సచివాలయం సిబ్బంది మాట్లాడుతూ సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో విజయవాడ లోని స్వరాజ్ మైదానంలో ఈనెల 19 బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తయిన కాంస్య విగ్రహంతో  పాటు మెమోరియల్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెంచమ్మ  గుంత సెంటర్ లో మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణ ప్రసాద్,వైసీపీ సీనియర్ నాయకులు ఆవుల నాగిరెడ్డి, మండల పార్టీ కమిటీ సభ్యులు గుర్రం గుర్రం ముత్యాలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సానికొమ్ము మల్లారెడ్డి,సచివాలయ సిబ్బంది వి.పురుషోత్తం,కె.శ్రీను నాయక్,కె.బేబీ,టి.మౌనిక,పీఈ టి శివ నాగరాజు,వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్




అగ్ని న్యూస్, కొమరోలు: మండలంలోని దద్దవాడ పంచాయతీ లో అలసంద పల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తి గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తుండగా ఎస్ఐ సుబ్బరాజు వారి బృందం పట్టుకున్నారు.అధికార పార్టీ సంబంధించిన వాలంటరీ బెల్ట్ షాపు నిర్వహించడం పట్ల జనం విస్తుపోయారు.

## వద్దిమడుగులో ముందస్తు సంక్రాంతి సంబరాలు



అగ్ని న్యూస్,కొనకనమిట్ల మండలంలోని వద్దిమడుగు ఎంపీ యూపీ పాఠశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు తాళ్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీలుభోగి మంటల నడుమ కోలాటంతో సంప్రదాయ నృత్యాలు చేశారు.విద్యార్థినిలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో హరిదాసు వేషధారణలో,భోగి పండ్ల వైభవం,వాయినాలు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం విద్యా కమిటీ చైర్మన్ బద్రి రాము మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే కుటుంబం అంత కలిసి చేసుకునే పండగ అని తెలిపారు. సంక్రాంతి వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.పండుగ విశిష్టతను తెలియ జేసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ల ధర్నాకు బిజేపి మద్దతు



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు వారి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు భారతీయ జనతా పార్టీ నాయకులు పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి కృష్ణారావు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు జీతాలు పెంచుతానని అధికారంలోకి వచ్చే ముందు చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఇస్తున్నప్పటికీ వాటిని వేరే పథకాలకు దారి మళ్లిస్తూ వారికి జీతాలు పెంచకుండా ఇలా రోడ్డుపాలు చేయడం దారుణమన్నారు. ఉద్యమాలు చేసే వారితో చర్చలు జరిపి స్పందించి సమస్యలు పరిష్కరించాలి తప్పా, మీ ఉద్యోగాలు తీసేస్తాం, ఎస్మా ప్రయోగిస్తాం అని బెదిరింపులకు దిగడం ప్రభుత్వ చేతకాని తనంగా చూడాల్సివస్తుంది అని అన్నారు. అధికారంలోకి వచ్చే ముందు అంగన్వాడీలకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా జీతాలు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం అంగన్వాడీల సమస్యల పైన ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణమన్నారు.వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించి బాలింతలకు పసిపిల్లలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు బొంతల కృష్ణ, కంభం వెంకటరమణ, పైడిమర్రి రామచంద్ర, మద్దెల లక్ష్మి, డి భాష, చలువాది మురళి, ఎస్ శివప్రసాద్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, చింతల నాసరయ్య తదితరులుపాల్గొని మద్దతు తెలిపారు.

## భాధితులకు త్వరితగతిన న్యాయం చేయడమే స్పందన లక్ష్యం




అగ్ని న్యూస్, ఒంగోలు: భాదితులకు త్వరితగతిన న్యాయం చేయడమే లక్ష్యముగా స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 110 పిర్యాదులు వచ్చినట్లు ఎస్పి తెలిపారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో మాట్లాడి వారి యొక్క సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

# దరిమడుగు లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలం లోని దరిమడుగు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు కే ఎర్రయ్య ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సోమవారం విద్యార్థులు భోగి మంటలు, ముగ్గుల పోటీలు ,భోగి పండ్లు తో చెరుకు గడలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఏవి. నారాయణ, ఏ కవిత, సీతమ్మ వెల్ఫేర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కరిముల్లా పాల్గొన్నారు .

# మున్సిపల్ కార్మికులపై నిర్బంధం దారుణం

**- కే వి పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి**




అగ్ని న్యూస్, ఒంగోలు: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులపై నిర్బంధం దారుణమని కే వి పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి తెలిపారు. మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె లో బాగంగా 14 వ రోజు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల వద్ద మున్సిపల్ కార్మికుల నిరసనలకు మద్దతుగా మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో పెరిగిన ధరలకు అనుగుణంగా న్యాయమైన జీతాలు చెల్లించకుండా మున్సిపల్ కార్మికులపై నిర్బంధ ప్రయోగించడాన్ని ఖండించారు. విజయవాడ లో అరెస్ట్ చెయ్యడం , గాయపర్చడం దుర్మార్గమైన దారుణమైన చర్య అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకు ఒక నెల బోనస్ లేదా 21వేలు, జీతం పైన కనీసం రూ 3000 జీతంపెంచాలని కార్మికులు కోరుకుంటున్నారన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు కూడా 11వ పి ఆర్ సి బేసిక్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.



# విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ



అగ్ని న్యూస్,కొమరోలు: 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత ట్యాబ్ లను అందజేస్తున్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్ లను పంపిణీ చేశారు. కొమరోలు జడ్పిటిసి సారే వెంకట నాయుడు, విశ్రాంత ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మార్కారెడ్డి,బంగారు. విశ్వరూపం,విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు బొర్రా వెంకటరత్నం , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురు స్వామి, ఎంపీటీసీ వెంకటరమణ , పాఠశాల కమిటీచైర్మన్ తదితరులు పాల్గొని ట్యాబ్ లను,విద్యార్థులకు అందజేశారు.

# అగ్ని జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్, మార్కాపురం: గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం అగ్ని న్యూస్ జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మార్కాపురం లోని తన కార్యాలయంలో ఆయన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని న్యూస్ సంచలన కథనాలు ఎప్పటికప్పుడు ఇస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నదని అన్నారు. అగ్ని పాత్రికేయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నాయకులు నజీర్,అర్ధవీడు మాజీ ఎంపీపీ నన్నెబోయిన రవికుమార్ యాదవ్,బేస్తవారపేట జడ్పీటీసీ బండ్లమూడి వెంకట రాజయ్య, గిద్దలూరు నగర పంచాయతీ 15వ వార్డు కౌన్సిలర్ శ్రీరాములు,కంభం ఎయంసీ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, అర్ధవీడు మండల జెసియస్ కన్వీనర్ కృష్ణా రెడ్డి, ఎమ్మెల్యే పిఎ నారాయణ, అగ్ని న్యూస్ ఎడిటర్ కాళంరాజు రామకృష్ణ, స్టాఫ్ రిపోర్టర్ గుమ్మ నాగార్జున యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.







# వసంతమ్మ నేతృత్వంలో భవిష్యత్తు కు గ్యారెంటీ



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ నేతృత్వంలో పట్టణంలోని 4 వ వార్డు లో సోమవారం సాయంత్రం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి ,ప్రజలు యోగక్షేమాలను కనుక్కొని, రాబోయే తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు మర్రి ఝాన్సీ రాణి,నాలుగో వార్డ్ తెలుగు మహిళలు , పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)